ప్రజాశక్తి

శుక్రవారం 10 మే 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

'ఓటు'ను వెక్కిరిస్తోన్న 'నోటు'..!

- రూ. 2నుంచి 3 వేల ధర
- వైసిపి, టిడిపి ప్రలోభాల పర్వం
- తాయిలాలు సరే సరే
- మూడ్రోజులే కీలకం

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైనది.. ఇప్పుడు ఇది అంగట్లో సరుకుగా మారిపోయింది.. బహిరంగ మార్కెట్‌లోకి వచ్చేసింది..ఎన్నికల సంఘం ఎన్ని నిబంధనలు పెట్టినా పట్టించు కోవడం లేదు. గెలిపే ధ్యేయంగా టిడిపి, వైసిపి ప్రలోబాలకు తెరతీశారు. ఇప్పటి వరకు జరిగింది ఒకటైతే ఈ మూడ్రోజులను కీలకంగా తీసుకున్నారు ఓటును చూసి నోటు వెక్కిరిస్తుంది.. రూ.2 వేలా..రూ.3 వేలా.. రూ.5 వేలా అంటుంది. పోస్టల్ బ్యాలెట్‌లోనూ ఉద్యోగులకు ఎరవేశారు. కొందరు సున్నితంగా తిరస్కరించారు. మంచి, చెడు, మన కోసం ఎవరు పనిచేస్తారు, ఎవరి చరిత్ర ఏమిటి పట్టించుకోనంత వరకు ఓటు అంగట్లో సరుకుగా మిగులుతుంది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల చరిత్రలో నిలిచి పోయేలా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు ప్రజలకు సేవ చేసి, చట్టసభల్లో తమ వాణిని వినిపించడానికి పార్లమెంట్, అసెంబ్లీ వెళ్లాలని ఓటు అడిగేవారు. నెల్లూరు జిల్లాలో ఎందరో ప్రముఖ రాజకీయ నేతలు అలా ఎదిగారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తమ వ్యాపారాలు, కాంట్రాక్టర్ల పనులు, రియల్ ఎస్టేట్, సమాజం లో గౌరవం కోసం పోటీపడుతున్నారు., వైసిపి, టిడిపి నేతలంతా అంతే. కొన్ని రాజకీయ కుటుంబాల మాత్రం దశాబ్దాల నుంచి ఎన్నికల్లో ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికలు టిడిపి, వైసిపికి ఎంతో కీలకంగా మారాయి. 2019లో జిల్లాలోని పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలన్నీ వైసిపి కైవసం చేసుకుంది. జగన్‌మోహన్‌రెడ్డి పై క్రేజ్ అంతలా ఉండడంతో ఆపార్టీ విజయ ఢంకా మోగించింది. ప్రస్తుతం వైసిపి ఎదురీత ఎదుర్కొంటుంది. సంక్షేమ పథకాలు అమలుచేసినా, అభివృద్ధి మాత్రం శూన్యమే. ఉద్యోగుల, యువత విషయంలో వైసిపి తప్పుచేసిందని ఆపార్టీ నేతలే అంటున్నారు. జిల్లా వ్యాపితంగా 20వేల మంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకున్నారు. అధికారపార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ కూడా అధికార, ప్రతిపక్ష పార్టీనేతలు తాయిలాలు అందించినట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం వైసిపి, టిడిపి భారీగా ఖర్చు చేస్తుంది. ఎంపి అభ్యర్థులుగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి, విజయ సాయిరెడ్డిలు గ్రామ, మండల, జిల్లా స్థాయి నేతలను కొనుగోలు .

2లో

నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరం అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి గెలుపుతోనే సాధ్యమవుతుందని నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న ఇండియా బ్లాక్ సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ పేర్కొన్నారు. గురువారం నెల్లూరు నగరంలోని 3,4 డివిజన్ల పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్, చేపలమార్కెట్ తదితర ప్రాంతాల్లో సిపిఎం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపలు అమ్ముకొని జీవనం సాగించే వారికి సరైన వసతుల్లేక, సౌకర్యాలు లేక చిరు వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్న సమయంలో సిపిఎం చేసిన పోరాట ఫలితమే ఈ ప్రాంతంలో చేపలమార్కెట్‌ను సాధించుకు న్నామన్నారు. ఈ ప్రాంతంలోనే కాకుండా కోటమిట్ట ప్రాంతంలో సైతం చేపల మార్కెట్ ఏర్పాటు చేయడంలో సిపిఎం కీలక భూమిక పోషించిందన్నారు. నగరంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడంలో సైతం సిపిఎం చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదన్నారు. స్థానిక సమస్యలైనటువంటి డ్రెయినేజీ, తాగునీటి సరఫరా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాటాలు చేసిందన్నారు. నగర అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నాని తన

2లో

ఓటర్లను అభ్యర్థిస్తున్న సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 117 - నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల సంఘం వారి ఆదేశానుసారం మౌలిక వసతులను కల్పించాలని, ఓటర్లకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలను గురువారం ప్రత్యక్షంగా తనిఖీ చేసి ఎటువంటి పొరపాట్లు జరగకుండా తగు చర్యలను తీసుకుని నివేదికలను అందజేయాలని సెక్టర్ అధికారులను

2లో

సెక్టార్ అధికారులతో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రెండు రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోవాలని ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం చేజర్ల మండలం కాకివాయి, కండాపురం, చిత్తలూరు గ్రామాలలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని కోరుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ఇక రెండు రోజులు మాత్రమే సమయం ఉందని, ప్రచార కార్యక్రమంతో పాటు ప్రజలకు ప్రలోభాలకు లొంగిపోకుండా ఉండాలని తెలుపుతున్నామన్నారు. ఐదేళ్లకు ఒక ప్రభుత్వం ఎలా పనిచేసి

2లో

మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : మహిళలు ఆర్థికంగా ఎద గాలంటే చంద్రబాబు పాలన మళ్లీ రావాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరరావు సతీమణి ఇంటూరి సౌజన్య పేర్కొన్నారు. నియోజ కవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు కోరుతూ ఆయన సతీమణి సౌజన్య గురువారం విస్తృత ప్రచారం చేశారు. కందుకూరు పట్టణంలోని 18 వార్డు, కందుకూరు మండలం కంచరగుంట, అనంతసాగరం, కోవూరు, ఉలవపాడు మండలం చాకిచెర్లలోఆమె ప్రచారం చేశారు. కంచరగుంటలో సంగా మాధవ యాదవ్ ఆధ్వర్యంలో సౌజన్యకు స్వాగతం పలికారు.సౌజన్య

2లో

ఓటర్లను అభ్యర్థిస్తున్న ఇంటూరి సౌజన్య

ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండి..! 8లో

దోపిడీ దొంగలను తరిమికొట్టండి 7లో

ఓట్లు తొలగించినవారిపై చర్యలు తీసుకోవాలి 7లో

'ఇండియా బ్లాక్'తో దేశాభివృద్ధి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇండియా బ్లాక్ గెలుపుతోనే దేశ భవిష్యత్తు సాధ్యమవుతుందని విసికె పార్టీ అధ్యక్షులు తిరుమావళవన్ అన్నారు. ఇండియా బ్లాక్ ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు నర్తకీ సెంటర్‌లో జరిగిన దళిత ఆత్మగౌరవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మతోన్మాద బిజెపి ప్రమాదం పొంచి ఉందన్నారు. మళ్లీ దేశంలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందన్నారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, విసికె, ఆమ్‌ఆద్మీ పార్టీలు ఉమ్మడిగా కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. దేశానికి రాహూల్‌గాంధీ ప్రధాని కాబోతున్నాడని, ఆయన వస్తేనే దళితుల హక్కులను కాపాడుతారన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారని, దేశ ప్రజల కోసం ప్రస్తుతం రాహులగాంధీ పోరాడుతున్నారన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు జోడో యాత్ర చేపట్టి దేశ ప్రజలకు దగ్గరయ్యారన్నారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడుతున్న వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు. ఇండియా బ్లాక్‌ను గెలిపించడం వల్ల దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోతుందన్నారు. జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన కె.రాజు పేదల మనిషిగా పేరుతెచ్చున్నారన్నారు. అటువంటి వ్యక్తికి ఓట్లు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి

2లో

మాట్లాడుతున్న నాయకులు

'ఓటు'ను వెక్కిరిస్తోన్న 'నోటు'

మొదటి పేజీ తరువాయి

చేశారు. భారీ మొత్తంలో ముట్టజెప్పి తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆహ్వానించారు. ప్రతి నియోజకవర్గంలోనూ కోట్లల్లో ఖర్చుచేసినట్లు తెలుస్తోంది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసిపి నేతలను తమ వైపు తిప్పుకోడానికి పెద్దఎత్తున ఖర్చుచేసినట్లు ప్రచారం సాగుతోంది. జిల్లా వ్యాపితంగా ఎనిమిది నియోజవర్గాల నుంచి నేతలు టిడిపిలోకి వలస వచ్చారు. విజయసా యిరెడ్డి తన పార్టీ నేతలను బుజ్జగించి, తాయిలాలు పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరు ఎంపి అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు ప్రచారం చేశారు. నేతలను కొనుగోళ్లు చేశారనే తెలుస్తోంది. ఇప్పుడు ఓటర్ల సమయం కావడంతో పెద్ద ఎత్తున తాయిలాలు ప్రకటిస్తున్నారు.

ఓటుకు నోటు..!

ఓటును నోటు వెక్కిరిస్తుంది. జిల్లా వ్యాపితంగా ప్రలోభాల పర్వం ప్రారంభమైనట్లు తెలుస్తోంది పోలింగ్‌కు మూడ్రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో వైసిపి, టిడిపి నేతలు ఓట్లు కొనుగోలు చేసే పనిలో పడ్డారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రెండు పార్టీల అభ్యర్థులు తమ నేతల ద్వార ఓట్లు కొనుగోలు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఓటుకు రూ.2 వేలు పంపిణీకి సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కోవూరు నియోజకవర్గంలో పోటీ అసక్తిగా మారింది. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మధ్య నువ్వా నేనా అన్నట్లు పరిస్థితి మారింది. ఎలాగైనా గెలవాలనే ఇక్కడ రేట్లు భారీగా పెంచినట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాపితంగా సుమారు 20.6 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. 70 శాతం మందికి నగదు పంపిణీ చేయడానికి సిద్ధం చేసినట్లు సమాచారం. కొందరు నిజాయతీపరులైన వ్యక్తులు తమ ఇళ్ల ముందు నా ఓటు అమ్మబడదు. అంటూ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. రాజకీయ నేతలు ఓటర్లు ఎలా తయారు చేశారంటే గతంలో తమ ప్రాంతంలో నగదు పంపిణీ చేయలేదని కొన్ని గ్రామాల్లో పోలింగ్‌ను బహిష్కరించారు. ప్రజలు, ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల్లో నిలబడ్డ వ్యక్తులు ఈ పరిస్థితులు చూసి అవాక్కవుతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే సాధారణ వ్యక్తులు, పార్టీలు ఎన్నికల నుంచి విరమించుకోవాల్సిందేనని రాజకీయ పరిశీలకులంటున్నారు

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్‌లో వెళ్లేందుకు అనువైన ర్యాంప్ ఏర్పాటు, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, ఫ్యాన్ల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వెలుపల క్యూ పద్ధతి పాటించేలా బారికేడ్ల నిర్మాణం, షామియానా, కూలర్ల ఏర్పాటును తనిఖీ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్ర పరిసరాల్లో నిఘా వ్యవస్థ, పోలీసుల పర్యవేక్షణ తదితర అంశాలపై ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ మహిళలం దరూ ఆర్థికంగా ఎదిగి అభివద్ధి చెందా లన్నదే టిడిపి ఉద్దేశ్యమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలను ఆదరిస్తుందన్నారు.. ఎన్నికల్లో ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను ఆదరించాలని కోరారు. కందుకూరు పట్టణంలోని 18 వ వార్డు బూడిద పాలెం లో సయ్యద్ నాయబ్ రసూల్, షేక్ ఇస్రాని భాషా ఆధ్వర్యంలో... సయ్యద్ నాయబ్ రసూల్, సయ్యద్ సుల్తాన్ భాషా, షేక్ ఫాజిల్, షేక్ అరాఫత్, షేక్ ఆరీఫ్, షేక్ సుహేల్, షేక్ షోహేల్, షేక్ సుల్తాన్, షేక్ జావిద్, సయ్యద్ అహ్మద్ లు పార్టీలో చేరగా, సౌజన్య కండువాలు కప్పి ఆహ్వానించారు. చాకిచెర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, బైరపునేని రమణయ్య, గోగినేని శివరామయ్య, చాతల భాస్కర్, ఎండేటి శ్రీను, మిరియం భాస్కర్, సంగా పాండు రంగారావు, సంగా మాధవ రావు ఉన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-జలదంకి : టిడిపి అభ్యర్థులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్‌లను గెలిపించి నారా చంద్రబాబునాయుడును చేసుకోవాలని కావలి మాజీ ఎంఎల్‌ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం అన్నవరం గ్రామంలో కాకర్ల సతీమణి ప్రవీణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల ఎస్‌సిసెల్ అధ్యక్షులు వేల్పుల వేణు ఆధ్వర్యంలో అన్నవరంలో నిర్వహిం చారు.

అన్నవరం గ్రామ ప్రజలు నీరాజనాలు పలికారు, భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చుతూ, పూలవర్షం కురిపిస్తూ, బ్యాండ్ మేళం కర్పూర హారతులతో మహిళలు స్వాగతం పలికారు.వంటేరు మాట్లాడుతూ ఓట్లు వేసి గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటాను అంటూ, గ్రామస్తులకు హామీ నిచ్చారు. గ్రామాల్లోని ప్రతి సమస్య పరిష్కా రానికి కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి టిడిపి హయాంలో మాత్రమే జరిగిందన్నారు. ఇళ్లు, రోడ్లు, కాలువలు, తదితర అన్ని అభివృద్ధి పనులు చేసింది టిడిపి ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. మోడీ సహకారంతో రాష్ట్ర ప్రజల తలరాతలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మార్చనున్నారని, బంగారు భవిష్యత్‌ను ఇవ్వను న్నారని తెలిపారు. ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. టిడిపి కన్వీనర్ పులుగుంట మధు మోహన్ రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, కోర్సిపాటి మాధవరెడ్డి, ముచ్చాల మనోహర్ రెడ్డి, వేల్పుల వేణుగోపాల్, వేల్పుల ధనుంజయ, రమేష్, వెంకట్రావు, మధురెడ్డి, కంచర్ల శరత్ బాబు, వడ్డే శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

రాజన్న విజయ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి-ఉదయగిరి

బిజ్జంపల్లి, కొత్తపల్లి గ్రామంలో మేకపాటి రాజన్న విజయ సంకల్ప యాత్ర విస్తృతంగా చేపట్టారు. మా నమ్మకం నువ్వే జగనన్న మా ఓటు నీకే మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్న నినాదాలతో గ్రామాలు మార్మో గాయి. ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మోసపు హామీలు ఇచ్చిన చంద్రబాబు, కాకర్ల సురేష్‌ను ప్రజలు నమ్మరని, సంక్షేమ సామ్రాట్ జగనన్నను తిరిగి ముఖ్య మంత్రి చేసుకునేందుకు మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి అను తనకు, ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్ర మంలో కాంట్రాక్టర్ అంబవరపు బలరామిరెడ్డి, బసిరెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ కన్వీనర్ మూలే సుబ్బారెడ్డి, ఉదయగిరి మండలం సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి,జె ఎస్ సి కన్వీనర్ కల్లూరి కష్ణా రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఆకుల్ రెడ్డి, యువ నాయకులు కొండ రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఆనందపురంలో 'ఇంటూరి' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం 11వ వార్డు, 155 పోలింగ్ బూత్ పరిధిలోని ఆనందపురం గ్రామం పూర్తిగా పసుపు జెండా కిందకు చేరింది. నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావుకు మద్దతుగా గ్రామంలోని 100 కుటుంబాలకు పైగా వివిధ వర్గాల ప్రజలు టిడిపిలో చేరాయి. కందుకూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తల్లపనేని వెంకటేశ్వర్లు సహా అనేకమంది పసుపు కండువాలు కప్పుకోవడంతో గ్రామంలో వైసిపి ఉనికి లేకుండా పోయింది. తొలుత ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాంకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. తల్లపనేని వెంకటేశ్వర్లతో పాటు దామచర్ల బ్రహ్మయ్య, తల్లపనేని అయ్యపనాయుడు, నారాయణరావు, మనోజ్ కుమార్, మందలపు మల్లి కార్జున, ఇంటూరి బాలకష్ణ, వెంకటరావు, వెంకటస్వామి సహా 15 కుటుంబాల వారు ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం సమక్షంలో పార్టీలో చేరారు.

ఇంటూరికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఎస్‌సి కాలనీ నుంచి : బొక్కా వెంకటరమణ, సుబ్బారావు, సంగీతరావు, శివయ్య, సుచ్చిపాటి మాలకొండయ్య, మరో 15 కుటుంబాలు వారు టిడిపిలోకి వెళ్లారు. ఎస్టీకాలనీ నుంచి : చౌడుబోయిన శ్రీను, రాము, వెంగయ్య, పోట్లూరి శేషయ్య, చెంచయ్య సహా 70 కుటుంబాల వారు పెద్ద ఎత్తున టిడిపి కండువాలు కప్పుకున్నారు. అనంతరం వార్డు పరిధిలోని శామీరపాలెం గ్రామంలో ఇంటూరి నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ కాలనీకి చెందిన కసుకుర్తి శ్రీహరి, మణికే శ్రీనివాసులు తదితరులు పార్టీలో చేరారు. వార్డు అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు తల్లపనేని రవీంద్ర, సుబ్బారావు, గోపి, నరసిం హారావు, రాము, కొచ్చర్ల మాధవరావు, వెంకటరమణ, ఆలూరి చెంచయ్య, బొక్కా మాధవరావు, దామా మధు, దామచర్ల రమేష్, ముప్పరాజు కష్ణారావు, పువ్వాడి రామ్మూర్తి, మాలకొండయ్య, బెజవాడ వెంకటేశ్వర్లు, మణికే మాల్యాద్రి, షరీఫ్, మునీర్ బాషా ఉన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

మొదటి పేజీ తరువాయి : ప్రజలందరూ గమనించాలని, ఈ రెండు రోజుల ప్రభావంతో ప్రజలు మారి పోకూడదన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు బెదిరింపు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, అలాంటి బెదింపులను ఎవరూ లెక్కచేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని అందించేందుకు కోట్లాది రూపాయలను జగనన్న అందజేసినట్లు వివరించారు. కాకివాయి గ్రామంలో 250 ఎకరాల్లో రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు కోట్లాది రూపాయలు సంక్షేమాన్ని అందించామన్నారు. ఐదేళ్ల పాటు జగనన్న పాలనలో రాష్ట్రంలో పేదరికం తగ్గుముఖం పట్టిందని, రానున్న రోజుల్లో మరింతగా రాష్ట్ర ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు జగనన్నకు మద్దతు తెలపాలని, సంక్షేమ ప్రభుత్వ సాధన కోసం 13న జరిగే ఎన్నికల్లో ఓటు వేసి ఎంఎల్‌ఎగా తనను, ఎంపిగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి, గ్రామ నాయకులు నాగిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, బాబులు నాయుడు, బత్తల ప్రసాద్ చౌదరి ఉన్నారు.

ఇండియా బ్లాక్‌తో దేశాభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

వస్తే ఆయన కేబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తారన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కె.రాజు మాట్లాడుతూ పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న తనను సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌ను గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యం పరిరక్షింపబడుతుందన్నారు. కోటీశ్వరుల మధ్య తాను, రమేష్ పోటీ చేస్తున్నామని, ప్రజలు గుర్తించి ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సభకు డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ఏఐసిసి ఎస్‌సి జాతీయ చైర్మన్ రాజేష్ లిహోనా,అధ్యక్షులు సెల్వా పెరుందత్తై, కర్ణాటక ఎంఎల్‌సి సుధాం దాస్, టిపిసిసి జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్, గుజరాత్ ఎంఎల్‌ఎ జె.జగదీష్ నివానీ, డాక్టరు యశోధర తదితరులు పాల్గొన్నారు.

బుర్రా సమక్షంలో వైసిపిలో చేరుతున్న దృశ్యం

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -ఉలవపాడు

ఉలవపాడులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ సయ్యద్ చాంద్ భాష తన అనుచరులతో కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బ్కురరా మధుసూదన్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌ను వీడి వైసిపిలో చేరారు. రాబోయే ఎన్నికల్లో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.వైసిపి మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, చింతం రాజారాం రెడ్డి , చేజర్ల వెంకట్రామిరెడ్డి, అమన బ్రోలు బ్రహ్మయ్య, కోటి కోట లింగం, మండల నాయ కులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరుతున్న దృశ్యం

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 23వ వార్డుకు చెందిన దేవరకొండ శివకష్ణ నాగరాజు, ఆంజనేయులు, వేణు, బుజ్జి, శ్రావణ్, జాలకోటయ్య, బబ్లు, బ్రహ్మయ్య, చందు, పార్వతి, మంగమ్మ తదితరులు గురువారం నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు.పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వి రవిచంద్ర, మాబాషా ఉన్నారు.

నిరంతరం ప్రజలపక్షాన పోరాడేది సిపిఎం

మొదటి పేజీ తరువాయి : ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై ఓటు వేయాలని, పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె.రాజు ఎన్నికల గుర్తు హస్తం పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎంఎ చిష్టి మాట్లాడారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ ప్రజల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తానని స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ అన్నారు. కావలి పట్టణం లోని 14, 15 వ వార్డుల్లో గురు వారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన పసుపులేటి సుధాకర్ కే ఓటు వేసి, తామంతా గెలిపించుకు తీరుతామని స్పష్టం చేశారు.

కరపత్రాలు పంచుతున్న దృశ్యం

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయాన్ని కోరుతూ గురువారం వారం గౌడ సంఘం నాయకులు కోవూరు మండల పరిధిలోని ఇనమడుగు, జమ్మిపాళెం గ్రామాల్లోని గమళ్లకు లస్తులందరి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అ గౌడ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలతో నాయకులు మాట్లాడారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుడు దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంతి రెడ్డి గెలుపు తథ్యమనే సూచికలు అడుగడుగునా కనిపిస్తున్నాయని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ఎన్నుకంటే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి వీలవుతుందని చెప్పారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దాసరి రమేష్, బండ్ల వినోద్,దాసరి శ్రీనివాసులు, దాసరి విజయ్ ,అన్నం వెంకటేశ్వరరావు , బండ్ల సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన **పుట్టు శ్రీలక్ష్మీ,** భర్త **గిరిధర్,** డోరు నెం.27-1-1101రు, 1వ ఫ్లోర్, సబ్-రిజిస్ట్రారు ఆఫీసు దగ్గర, లక్ష్మీనగర్,నెల్లూరుసిటీ అను వారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా:నాక్లయింట్ నెల్లూరు బిట్-2,సర్వే నెం.1220రు, హరనాథపురంలోని "శ్రీకృష్ణాఅవెన్యూ" అను ప్రదేశమునకు సమీపమున డోరు నెం.16-3-1299 రుకు సమీపం, 65 అంకణములు లేక 520 చదరపు గజముల స్థలములో నిర్మించియున్న "MANIDWEEPAM" అను పేరు గల అపార్ట్‌మెంట్‌లో ఆర్.సి.సి. Flat కట్టుబడి వివరం. మూడవ ఫ్లోర్ నెం.301 రు గల ఆర్.సి.సి. శ్లాబ్ ఫ్లాట్,విస్తీర్ణం 1400 చదరపు అడుగులు కామన్ ఏరియాతో కలిపి. 65 అంకణముల స్థలములో సమిష్టిన 8 అంకణములా 9 చదరపు అడుగులు లేక 65 చదరపు గజములు అవిభక్తస్థలం. స్టిల్ట్ ఫ్లోర్‌లోని 120 చదరపు అడుగులు కార్ పార్కింగ్ ప్లేస్‌న్నూ, ఆములూరు కామాక్షి, భర్త శ్యాంసుందర్ గారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం **తేది: 26-10-2018 డాక్యుమెంటు నెం.11384/ 2018** ద్వారా కొనుగోలు చేసినారు. సదరు డాక్యుమెంటుకు సంబంధించిన లింకు డాక్యుమెంట్లు అయిన రిజిష్టర్డు విక్రయ పత్రం **తేది:08-09-2015 డాక్యుమెంటు నెం.6571 /2015,** రిజిష్టర్డు బిల్డర్ అగ్రిమెంటు **తేది: 08-09-2015 డాక్యుమెంటు నెం.6572/2015, రిజిష్టర్డు బిల్డర్ అగ్రిమెంటు** నకు **సవరణ పత్రం తేది: 05-05-2012 డాక్యుమెంటు నెం.3158/2016 మరియు బిల్డర్ అగ్రిమెంటు** సవరణ పత్రము నకు సవరణ పత్రం **తేది: 19-05-2016 డాక్యుమెంటు నెం.3469/2016 ర్లును** తీసుకొని **తేది: 24-04-2024** న నాక్లయింట్ తన నివాసము నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RASMECC) వేదాయపాళెం నెల్లూరు వారికి సదరు ఒరిజి నల్ డాక్యుమెంట్స్‌ను ఇవ్వ డానికి ఆటో ఎక్కి వేదాయపాళెం సెంటర్‌లో దిగి బ్యాంక్ వద్దకు పోవుచుండగా మార్గమధ్యలో పోయినవి. సదరు ఒరిజినల్ లింక్ **డాక్యుమెంట్లు నెం.6571/2015, 6572/ 2015, 3158/2016 మరియు 3469/2016** ర్లు ఎవ్వరికైనను దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. సదరు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లును ఉపయోగించి ఎవ్వరైనా ఎట్టి లావాదేవీలు జరిపిన అవి చెల్లనేరవు. అవి నా క్లయింట్‌ను బద్ధగించవు.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
అడ్వకేట్
ఫస్ట్‌ఫ్లోర్, 25-1-672, జెడ్పీ కాలనీ,
పొదలకూరు రోడ్డు, నెల్లూరు, సెల్: **9441715096**

ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నేను లోకల్.. నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నా.. పిలిస్తే మీ వాడిగా మీ వెంటే నడిచి సమస్యను పరిష్కరిస్తా.. అటువంటి నాయకుని ఎన్నుకుంటే మరింత సేవ చేయడంతో పాటు అభివృద్ధికి బాటలు వేస్తారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. 12వ డివిజన్, సౌత్ రాజుపాళెం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డితో కలిసి గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడేవిధంగా అద్భుత రాజదాని కావాలంటే మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు.టిడిపి సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రత్యేకించి మహిళలకు

మాట్లాడుతున్న రూరల్ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఎంతో మేలు జరగనుందన్నారు. పరిశ్రమలు వస్తాయని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తారని, ఉద్యోగం వచ్చేంతవరకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తారన్నారు.మే 13న జరగ బోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డినీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డినీ సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మనుబోలు సికిందర్ రెడ్డి, నాసిన శ్రీనివాసులు గౌడ్, తుమ్మకూరు అనిల్, ఇన మల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు

కొద్దిరోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఎంపిగా తనకు అవకాశం ఇవ్వండి...దేశంలోనే నెల్లూరును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలబెడతానని వైఎస్సార్సీపీ ఎంపి అభ్యర్థి విజయ సాయిరెడ్డి అన్నారు. గురువారం సిటీ నియోజక వర్గంలో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్,నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, పార్టీ సిటీ అధ్యక్షుడు పెంచల్ రెడ్డి తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహంచారు..ఈ ప్రచారంలో వైఎస్ఆర్ సిపి అభ్యర్థులకు పార్టీ శ్రేణులు,ప్రజలు బ్రహ్మరథం పట్టారు..అడుగడుగునా వారికి ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ...నెల్లూరు అభివృద్ధి కోసం తాము ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలను 100శాతం అమలు చేస్తామన్నారు.. ముఖ్యంగా నగరంలో డ్రెయినేజీ వ్యవస్థను

పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయసాయిరెడ్డి

మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు..సోమశిల హైలెవల్ కెనాల్ నిర్మాణం పూర్తిచేసి సాగునీరు,లక్షల మందికి దాహార్తిని తీర్చేందుకు తాగు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు..రైతులు వ్యవసాయ ఉత్పత్తులు నిల్వచేసుకునే విధంగా మెగా గోడౌన్స్ ఏర్పాటు చెస్తామన్నారు..నెల్లూరులో పుట్టి పెరిగి ఇతర రాష్ట్రాలలో స్థిరపడిన పారిశ్రామిక వేత్తలను సొంత జిల్లాకు తీసుకొచ్చి పరిశ్రమలు ఏర్పాటుకు కషి చేస్తానని చెప్పారు..అలాగే మెగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు, మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు.

డిడిఎం రవిసింగ్‌కు సన్మానం

ప్రజాశక్తి-కోవూరు: లేగుంటపాడు లో నాబార్డ్ డి డి ఎం రవి సింగ్ కు బదిలీవీడ్కోలు సన్మానం కార్యక్రమం జరిగింది. ఈ స్థానములో నూతన డి డి ఎం బాబు బాధ్యత లను స్వీకరించారు ప్రగతి యువ కేంద్రం అధినేత గును పాటి ప్రసాద్ రెడ్డి బూపేష్ రెడ్డిలు ఆధ్వర్యంలో ఈ సన్మానం కార్యక్రమం ఘనంగా జరిగింది ఆయన రైతులకు చేసిన సేవలను సిబ్బంది కొనియాడరు.



సన్మానం చేస్తున్న దృశ్యం

వాల్మీకులది ఘనమైన చరిత్ర

ప్రజాశక్తి-ఉదయగిరి

వాల్మీకులకు ఘనమైన చరిత్ర ఉందని రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి చరిత్ర పుటల్లోనికి ఎక్కారని అటువంటి చరిత్ర కలిగిన వారు ఉదయగిరి నియోజకవర్గంలో 500 కుటుంబాలు ఉన్నాయని వారందరూ కలిసి ఉదయగిరి చరిత్రను తిరగరాయాలని ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో వాల్మీకి ఆత్మీయ సోదరి సోదరీమణులతో సమావేశం నిర్వహించారు. వాల్మీకుల ందరూ ఐక్యంగా తెలుగుదేశానికి మద్దతిచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 13న జరిగే ఎన్నికల్లో ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ అనే తనకు సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీ అందించాలాన్నారు. శేఖర్, విజయ్ కుమార్, కొండే రమణయ్య, మట్ల చంద్ర శేషయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డి

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని ఇనమడుగు రెండు సచివాలయం పరిధిలో ఎద్దుల రేవు సంఘం దళితవాడ పరిధిలో వైసిపి ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఈసందర్భంగా కోవూరు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ కింద 14 కోట్ల రెండు లక్షలు ముఖ్యమంత్రి ఇచ్చారన్నారు. నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలలన్నీ ప్రభుత్వ పాఠశాలలను రూపు మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు.

పౌష్టికాహారాన్ని అందజేస్తున్న దృశ్యం

మాతా శిశుమరణాలు నివారించాలి

ప్రజాశక్తి-కావలి

వెంగళరావు నగర్ పి.హెచ్. సి డాక్టర్ రామ్ సెంటర్, జవహర్ భారతి విశ్వోదయ సంయుక్తఆధ్వర్యంలో గురు వారం వైద్య శిబిరం నిర్వహించారు.పి.హెచ్. సి వైద్యులు డాక్టర్ రమ్య మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించు కోవడం ద్వారా మాతృ , శిశు మరణాలు నివారించొచ్చని , రక్త హీనతను అధిగమించాలంటే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గర్భిణులు డాక్టర్ల సలహాలు పాటిస్తూ తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని , ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వాలన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు ఐరన్, ఫోలిక్, కాల్షియం, విటమిన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, సూపరవైజర్ సుగుణమ్మ, ఎఎన్ఎంలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని ముంగలదొరువు గ్రామ పంచాయతీలో గురువారం వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కూడా మంత్రి గోవర్ధన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు కొండంత అండగా నిలిచారాని తెలిపారు. రా ష్ట్రంలో పేద, బడుగు, బల హీన వర్గాల ప్రజల సంక్షే మం, అభివద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.యస్. జగ న్ మోహన్ రెడ్డి పాలన సాగిందన్నారు.

ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు వివరించారు. నిరం తరం అభివద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వై యస్సార్ కాంగ్రెస్ పార్టీకి, సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాలను చేపట్టిన మంత్రి గోవర్ధన్ రెడ్డిని మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించా ల ని విజ్ఞప్తి చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియో జకవర్గంలో చేసిన అభివద్ధి గురించి ప్రజలకు వివరిం చారు. ప్రస్తుతం అభివద్ధి, సంక్షేమం కళ్ళ ముందు కని పిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, వెరిచర్ల శ్రీనివాసులు, వేగూరు శ్రీనివాసులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
శుక్రవారం 10 మే 2024

ఎన్నికల విధులకు 255 బస్సులు

- అన్ని ప్రధాన బస్టాండ్ల నుంచి బయలుదేరనున్న బస్సులు
- కందుకూరు నుంచి వెంకటగిరి వెళ్లే వారికి నెల్లూరులో లింక్ బస్సులు

ప్రజాశక్తి-కందుకూరు

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న పోలింగ్ విధులు కేటాయించబడిన పోలింగ్ అధికారులు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు 255 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ బస్టాండ్ల నుండి సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల విధులు నిర్వహించేందుకు వెళ్లనున్న పోలింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులు లేకుండా సులభంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అన్ని మార్గాల్లో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 12వ తేదీ ఉదయం 6 గంటలకు సంబంధిత బస్టాండ్ల నుండి బస్సులు బయలుదేరతాయని, అదేవిధంగా 13వ తేదీ రాత్రి 10.30, 11.30, 12.30 గంటలకు తిరుగు ప్రయాణమవుతాయని చెప్పారు.

బస్సులు బయలుదేరు వివరములు

నెల్లూరు మెయిన్ బస్టాండు నుండి కందుకూరుకు 19 బస్సులు, కావలికి 23 బస్సులు, ఆత్మకూరుకు 18 బస్సులు, ఉదయగిరికి 27 బస్సులు, సర్వేపల్లికి 16 బస్సులు బయలుదేరుతాయి.
కావలి మెయిన్ బస్‌స్టేషన్ నుంచి కందుకూరుకు 4 బస్సులు, ఆత్మకూరుకు 8 బస్సులు, కోవూరుకు 5 బస్సులు, నెల్లూరుకు 9 బస్సులు, సర్వేపల్లికి 5 బస్సులు, ఉదయగిరికి 5 బస్సులు బయలుదేరుతాయి.
కందుకూరు మెయిన్ బస్టాండు నుండి కావలికి 5 బస్సులు, ఆత్మకూరుకు 4 బస్సులు, కోవూరుకు 5 బస్సులు, నెల్లూరుకు 5, సర్వేపల్లికి 5, ఉదయగిరికి 5 బస్సులు బయలుదేరుతాయి.
ఆత్మకూరు మెయిన్ బస్టాండు నుంచి కావలికి 6 బస్సులు, కందుకూరుకు 8 బస్సులు, కోవూరుకు 6, నెల్లూరు 12, సర్వేపల్లికి 6, ఉదయగిరికి 6 బస్సులు బయలుదేరుతాయి.
ఉదయగిరి మెయిన్ బస్టాండు నుంచి కావలికి 8 బస్సులు, కందుకూరుకు 6 బస్సులు, కోవూరుకు 6, నెల్లూరుకు 11, సర్వేపల్లికి 5, ఆత్మకూరుకు 7 బస్సులు బయలుదేరుతాయి.

కందుకూరు నుంచి వెంకటగిరి వెళ్లే వారికి నెల్లూరులో లింక్ బస్సులు

కందుకూరు నుంచి వెంకటగిరికి పోలింగ్ విధుల నిమిత్తం వెళ్లే సిబ్బందికి నెల్లూరు మెయిన్ బస్టాండులో రెండు లింక్ (కనెక్టింగ్) బస్సులను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. కందుకూరు బస్టాండు నుంచి బయలుదేరిన బస్సులు నెల్లూరు మెయిన్ బస్టాండు వరకు ప్రయాణిస్తాయని, నెల్లూరు నుంచి వెంకటగిరి వెళ్లేందుకు రెండు లింక్ (కనెక్టింగ్) బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విషయాన్ని కందుకూరు నుంచి వెంకటగిరి వెళ్లే పోలింగ్ అధికారులు, సిబ్బంది గమనించాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించబడిన పోలింగ్ అధికారులు, సిబ్బంది అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాకు చేరుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

కాకర్లపై పాలవల్లి విమర్శలు

ప్రజాశక్తి-జలదంకి

ఉదయగిరి చరిత్ర మేకపాటి కుటుంబ చరిత్ర తెలియని కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రజలకు సేవలేమి చేస్తాడని మండల వైసిపి కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి విమర్శించారు. ఉదయగిరి ప్రాంతంలోనే కాక ఇతర ప్రాంతాల సహితం ఎన్నో ప్రజాహిత సేవా కార్యక్రమాలు దశాబ్ధాల నుండి నిర్వహిస్తున్న మేకపాటి కుటుంబాన్ని విమర్శించే స్థాయి కాకర్ల సురేష్‌కు లేదని దుయ్యబట్టారు. ఇటీవల కాకల సురేష్ తమ ప్రచార కార్యక్రమాలలో వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, వేణుంబాక విజయసాయిరెడ్డిలపై స్థాయికి తగిన విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏ పదవి లేకుండా జలదంకి మండల రైతుల సాగునీటి కోసం పోరాటాలు నిర్వహించి సాగునీరు అందించి, ఎండుతున్న పైరులను కాపాడిన ఘనత రాజగోపాల్ రెడ్డికే దక్కుతుందన్నారు. మరి రైతుల కోసం ప్రజల కోసం ఏమి పోరాటాలు చేశావో సభా ముఖంగా తెలియజేస్తే ప్రజలు హర్షిస్తారని కాకర్ల సురేష్‌కు హితబోధ చేశారు. కేవలం రాజకీయ లబ్ధి పొందేందుకే ట్రస్ట్ పేరిట సేవా కార్యక్రమాలు చేస్తున్నానని గొప్పలు చెప్పుకోవడం సహేతికంగా లేదన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఏదో కొద్దిపాటి కార్యక్రమాలు నిర్వహించి అపరదాన కర్ణుడు అంటూ గొప్పలు చెప్పుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ అభివద్ధికి మేకపాటి కుటుంబం చేసిన సేవ కార్యక్రమాలతో పోలిస్తే తమరు చేసినవి ఆవగింజంత కూడా లేవని చరిత్ర తెలుసుకొని మాట్లాడితే సమంజసంగా ఉంటుందని హితవు పలికారు. ఈ ప్రాంతంలో విజయసాయి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి ప్రచారానికి లబ్ధి పొందిన ప్రజలు తండోప తండాలుగా వస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వం ద్వారా ప్రజలు నాయకులకు ఎదురేగి స్వాగత సత్కారాలు పలికే తీరు నాటి లవకుశ సినిమాను తలపిస్తుందన్నారు. లవకుశ సినిమాను వీక్షించేందుకు ప్రజలు ఎడ్లబండ్లపై తండోపతండాలుగా వెళ్లారన్నారు. నేడు జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు జగనన్న ప్రతినిధులను ఆశీర్వదించేందుకు ప్రచారానికి తండోప తండాలుగా వస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను కాకర్ల సురేష్ అధ్యయనం చేస్తే ఆయన చరిత్ర ప్రజాసేవ అంటే ఏమిటో తెలుస్తుందని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న పాలవల్లి మాలకొండారెడ్డి

పాలవల్లి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం:

స్వగ్రామమైన జలదంకి మండలం అన్నవరం గ్రామాలలో జలదంకి మండలం వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ పంచాయతీ మాజీ సర్పంచ్ నెల్లూరు జిల్లా ఎస్‌సిసెల్ జనరల్ సెక్రెటరీ దామెర్ల దేవదాసు. స్థానిక సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ, గుమ్మడి రమేష్, గోచిపాతల వెంకట కృష్ణయ్యలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధే వైసిపి అజెండా అంటూ ఓటు వేయాలని కరపత్రాలను పంచుతూ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో అన్నవరం యూత్ పాల్గొన్నారు.

సర్వేపల్లి అటో..ఇటో..ఎటో..!

- 7 సార్లు కాంగ్రెస్ - 4 సార్లు టిడిపి - 2 సార్లు వైసిపి
- ఇక్కడ వరుసగా మూడు సార్లు ఎవరూ గెలవలేదు
- 1955-2024 ఎన్నికల రివ్యూ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సర్వేపల్లి నియోజకవర్గంలో జిల్లాలో విచిత్ర, వింత పరిస్థితులున్నాయి. ఇక్కడ పోటీచేసిన ప్రతి పార్టీ రెండు సార్లు వరుసగా గెలిచింది. తరువాత ఓడిపోయింది. 1955లో కాంగ్రెస్ రెండు సార్లు గెలిచింది. మధ్యలో రెండుసార్లు సిపిఐ, ఇండిపెండెంట్‌లు గెలిచారు. 1972,1978లో కాంగ్రెస్ 1983,1985లో టిడిపి. 1989లో కాంగ్రెస్. 1994, 1999లో టిడిపి, 2004,2009 కాంగ్రెస్, 2014,2019 వైసిపి విజయం సాధించింది. ఇప్పుడు వైసిపి, టిడిపి పోటీపడుతోంది. పాత రికార్డు తిరిగి రాస్తారా, ఏం జరుగుతుందో చూడాలి. 1955 నుంచి ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. బెజవాడ గోపాల్‌రెడ్డి (కాంగ్రె) సిపిఐ అభ్యర్థి కె.బి,రెడ్డిపై విజయం సాధించారు. 1955లో జరిగిన ఉప ఎన్నికల్లో వి.కోదండరామిరెడ్డి (కాంగ్రెస్) ఇండిపెండెంట్ అభ్యర్థి ఎస్. ఎ,రెడ్డి పై విజయం సాధించారు. 1962 ఎన్నికల్లో వి. వెంకురెడ్డి (ఇండి) కాంగ్రెస్ అభ్యర్థి వి.కోదండరామిరెడ్డిపై గెలిచారు. 1967లో దీనిని ఎస్‌సిలకు కేటాయించారు. స్వర్ణ వేమయ్య (సిపిఐ) ఇండిపెండెంట్ అభ్యర్థి శంకరరావు జోగిపై గెలిచారు. 1972లో కూడా ఎస్‌సిలకే దక్కింది. మంగళగిరి నానాదాస్ (కాంగ్రెస్) సిపిఐ అభ్యర్థి స్వర్ణవేమయ్య పై విజయం సాధించారు. 1978లో సివి. శేషారెడ్డి (కాంగ్రె) జనతాపార్టీ అభ్యర్థి ఆనం భక్తవత్సలరెడ్డిపై భారీ విజయం సాధించారు. 1983లో ఎన్‌టి రామారావు పార్టీ ఏర్పాటు చేశారు. ఆ ఎన్నికల్లో చెన్నారెడ్డి పెంచలరెడ్డి (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి సివి శేషారెడ్డిపై గెలిచారు.

> సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయి. నెల్లూరు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లోని సర్వేపల్లి నియోజకవర్గం తిరుపతి పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. ఇక్కడ జరిగిన ప్రతీ ఎన్నికల్లోని పరిస్థితులు 1955 నుంచి కనిపిస్తున్నాయి. వరుసగా కాంగ్రెస్, టిడిపి, వైసిపి రెండేసి సార్లు విజయం సాధించాయి. జిల్లాలో ఈ ఒక్క నియోజకవర్గమే ప్రత్యేకంగా కనిపిస్తోంది. టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇక్కడ నుంచి రెండు సార్లు గెలిస్తే, వరుసగా నాలుగుసార్లు ఓడిపోయారు. మళ్లీ ఇప్పుడు పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలో వరుసగా ఐదోసారి పోటీ చేస్తున్న నేతగా సోమిరెడ్డి రికార్డు సృష్టించారు. ప్రస్తుతం కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సోమిరెడ్డి మధ్య నువ్వా.. నేనా.. అన్నట్లు పోటీ నెలకొంది..

సివి శేషారెడ్డి

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ఆదాల ప్రభాకర్‌రెడ్డి

బెజవాడ గోపాల్‌రెడ్డి

1985లో ఈదూరు రామకృష్ణారెడ్డి (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి కోటంరెడ్డి విజయకుమార్‌రెడ్డి పై సుమారు 30 వేల మెజార్టీ సాధించారు. 1989లో సి.వి శేషారెడ్డి (కాంగ్రె) టిడిపి అభ్యర్థి పి.దశరథరామిరెడ్డిపై గెలిచారు. 1994లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి సివిశేషారెడ్డిపై 25 వేల మెజార్టీ సాధించారు. 1999లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి సివిశేషారెడ్డిపై 16 వేల మెజార్టీతో గెలిచారు. 2004లో ఇక్కడ నుంచి ఆదాల ప్రభాకర్‌రెడ్డి (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై 7 వేల మెజార్టీ సాధించారు. 2009లో ఆదాల ప్రభాకర్‌రెడ్డి (కాంగ్రె) టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై 10వేల మెజార్టీ సాధించారు. 2014లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి (వైసిపి) టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 5 వేలు మెజార్టీతో గెలిచారు. 2019లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి (వైసిపి) టిడిపిఅభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో ప్రత్యేక పరిస్థితులు కనిపిస్తున్నాయి. వరుసగా ఎవరూ మూడో సారి విజయం సాధించలేదు. ఏ రాజకీయపార్టీ అయినా రెండు సార్లు మాత్రమే వరుస విజయాలు సొంతం చేసుకుంది. ఇక్కడ నుంచి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మూడోసారి ప్రయత్నం చేస్తున్నారు. ఆయన రికార్డు బ్రేక్ చేస్తారా లేదా చూడాలి. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 1994 నుంచి ఇక్కడే పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ఆరుసార్లు పోటీచేశారు. రెండు సార్లు మాత్రమే విజయం సాధించారు. ఒక్కసారి కోవూరు నుంచి పోటీచేశారు. ఈ ఎన్నికల్లో ఏదైనా రికార్డే. కాకాణి గోవర్ధన్‌రెడ్డి గెలిసే మూడోసారి గెలిచిన వ్యక్తిగా రికార్డు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలిస్తే ఏడుసార్లు పోటీచేసిన వ్యక్తిగా రికార్డు ఏం జరుగుతుందో చూడాలి.

ఇండియా బ్లాక్ అభ్యర్థుల గెలుపునకు

సిపిఎం ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజాసమస్యల పరిష్కారానికి పార్లమెంటు, అసెంబ్లీలో ప్రజాగళాన్ని వినిపించే ఇండియా కూటమిలోని అభ్యర్థులైన కొప్పుల రాజును, మూలం రమేష్‌ను గెలిపించాలని కోరుతూ 49, 50 డివిజన్లో సిపిఎం నెల్లూరు మండల కమిటీ కోవూరు మండల కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, నాయకులు జి.సుధీర్, శేషం సుదర్శన్, కె.నరేష్, ఎస్‌కె రసూల్, జి బుజ్జయ్య, సత్యం, అమీర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : కాంగ్రెస్, సిపిఐ,ఆమ్ ఆద్మీ, విసికె పార్టీలు బలపరిచిన సిపిఎం నెల్లూరు నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం, ఎంపి అభ్యర్థి కె రాజును హస్తం గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని నాయకులు ప్రచారం చేశారు. 40 డివిజన్ సిఎన్‌ఆర్ ప్లాట్లు, రామిరెడ్డి బంగ్లా వీధి, యాదవ్ వీధి, కోనేటిమిట్ట, ప్రాంతాల్లో కొండా ప్రసాద్, మాలకొండయ్య, నిప్పో బాషా,మోహన్, గోపాల్, ఎస్‌కె ఖాదర్‌బాషా, కొండారెడ్డి, శేఖర్, వెంకటేశ్వర్లు, నాగూర్, విజయమ్మ, కార్మికులు ప్రచారం చేశారు.15 డివిజన్ శాఖ పరిధిలోని అన్నపూర్ణ అపార్ట్మెంట్, మసీద్ సెంటర్, కొప్పరపు వారి వీధి, ఆంధ్ర బ్యాంక్ ఏరియాలో డివిజన్ కార్యదర్శి శ్రీనివాసుల రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు రాజా, తదితరులు ప్రచారం చేశారు. 14వ డివిజన్లో పాటల శీనయ్య, కుమార్, తదితరులు బ్యాలెట్ నమోనా కరపత్రంతో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. 43వ డివిజన్ జెండా వీధి, కోటమిట్ట, 51,52 డివిజన్ ప్రాంతాల్లో సిపిఎం శాఖ సభ్యులు భవన నిర్మాణ కార్మికులు. 11డివిజన్‌లో జిల్లా కమిటీ సభ్యురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, నాయకులు పి.సూర్యనారాయణ, తదితరులు ప్రచారం చేశారు.

11వ డివిజన్‌లో..

14వ డివిజన్‌లో..

15వ డివిజన్‌లో..

40వ డివిజన్‌లో..

43వ డివిజన్‌లో..

52వ డివిజన్‌లో..

కావలిలో..

49, 50 డివిజన్లలో

ప్రజాశక్తి-కావలి రూరల్ : కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ఇండియా కూటమి తరఫున పోటీ చేస్తున్న వామపక్ష, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిపిఎం నాయకులు గురువారం పట్టణంలోని శాంతినగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాజ్యాంగాన్ని దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు కాంగ్రెస్, వామపక్ష పార్టీలు ఇంకా మరికొన్ని పార్టీలు కలిసి ఇండియా వేదికగా ఏర్పడినట్లు తెలిపారు. ఇండియా వేదిక తరపున కావలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న పొదలకూరు కళ్యాణ్, పార్లమెంటుకు పోటీ చేస్తున్న కొప్పుల రాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పి తిరుపాలు, వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, ఎస్‌ఎఫ్ఐ వై.ఉదయ్ కుమార్, మవిన్ కార్యకర్తలున్నారు.

రైతు బిడ్డను ఆదరించండి..

ప్రజాశక్తి-ఉదయగిరి

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెరుకూరి వేణుగోపాల్ నాని తనను ఆదరించాలని నియోజవర్గ ప్రజలను కోరారు. గురువారం వింజమూరు సెంటర్‌లో నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎంఎల్ఎ అభ్యర్థి చెరుకూరి వేణుగోపాల్ నాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన మెట్ట ప్రాంతాలకు కేరాఫ్‌గా మారిన ఉదయగిరి నియోజకవర్గాన్ని ఏ రాజకీయ పార్టీల నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందానా అభివృద్ధికి నోచుకోక మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో అది చేస్తాం.. ఇది చేస్తాం.. అంటూ ఓటర్లను మభ్యపెట్టి అధికారం చేతిలోకి రాగానే తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారు తప్ప ఉదయగిరి అభివృద్ధి కోసం పాటుపడిన ఏ రాజకీయ నాయకులు లేరని వివరించారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న జలాశయాలను పునరుద్ధరించి సాగు, తాగునీరు కొదవ లేకుండా తెప్పించి ఉదయగిరిని సస్యమలంగా తీర్చిదిద్దుతానన్నారు. నందవరం టు ఉదయగిరి రోడ్డు వేయిస్తానని ఉదయగిరిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. జరగనున్న ఎన్నికల్లో రైతు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

మాట్లాడుతున్న స్వతంత్ర అభ్యర్థి చెరుకూరి వేణుగోపాల్

'కాకర్ల సురేష్' ప్రత్యేక మేనిఫెస్టో..

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధికి తెలుగుదేశం జనసేన బిజెపిల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేశారు.

తాగు - సాగునీరు

ప్రతి ఇంటికి మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయడం ద్వారా తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి. ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా చేయబడును. 50 నుండి 100 కుటుంబాలు ఉన్న గ్రామాలలో సైతం వాటర్ ప్లాంట్లు ఏర్పాటుతో ఫ్లోరైడ్ సమస్య శాశ్వత నివారణకు సత్వర చర్యలు. అసంపూర్తిగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టు, పెద్దిరెడ్డిపల్లి మర్రివూట్ల రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి కృషి. సోమశిల ఉత్తర కాలువను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, ఆయకట్ట పరిధిలోని వ్యవసాయ భూములన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషి. పిల్లాపేరు ఆనకట్ట పనులు, గండిపాలెం ప్రాజెక్ట్ మరమ్మతు పనులు పూర్తిచేసి, ప్రాజెక్టులను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి. వింజమూరులో సమ్మర్ స్టోరేజీ నిర్మాణానికి కృషి.

మౌలిక వసతుల కల్పన

మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం. ప్రతి గ్రామాన్ని సి.సి.రోడ్లతో మెయిన్ రోడ్లకు అనుసంధానానికి కృషి. అవసరమైన అన్నిచోట్ల వీధిలైట్లు ఏర్పాటు. అర్హులైన కుటుంబాలకు అధునాతన వసతులతో కూడిన టిడ్కో గృహాల నిర్మాణం లేదా ఇంటి స్థలాల పంపిణీకి కృషి. మొబైల్ సిగ్నల్స్ కూడా అందని పలు గ్రామాలలో టెలీకమ్యూనికేషన్ వ్యవస్థను మెరుగుపరచడానికి సత్వర చర్యలు.

యువతకు ఉపాధి కల్పన

స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక సుమారు 85శాతం యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నందున, స్థానికంగా మౌలిక వసతులు కల్పించి, సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టం ద్వారా అనువైన చోట చిన్న, మధ్య, భారీ పరిశ్రమల ఏర్పాటుతో 10వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన. యువతకు నైపుణ్యాభివృద్ధిలో భాగంగా, ప్రతి మండల కేంద్రంలో కంప్యూటర్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు స్వయం ఉపాధి కోసం ఎయిర్ కండీషనింగ్, ఫ్రిడ్జ్, కంప్యూటర్, సోలార్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులు వంటి కోర్సుల్లో శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పనకు కృషి. చేనేత వృత్తి గల యువతకు ప్రత్యేకంగా శిక్షణచేనేత పరిశ్రమలకు ప్రోత్సహకాలు అందించడం.

వైద్య సేవలు

అనారోగ్య సమస్యలకు వైద్య పరీక్షల కోసం నెల్లూరు, చెన్నయ్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తున్నందున, నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా అత్యాధునిక వసతులతో కూడిన డయాగ్నొస్టిక్స్ సెంటర్లు ఏర్పాటు. కిడ్నీ వ్యాధితో బాధపడే రోగులకు అధునాతన వసతులతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు. ఉదయగిరి, వింజమూరు మండల కేంద్రాలలో అన్ని వసతులతో కూడిన 24 / 7 అత్యవసర కేసుల విభాగంతో కూడిన 100 పడకల గదుల ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణానికి కృషి. మండల కేంద్రాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వసతులు మెరుగుపరిచి, చిన్నపిల్లలకు మహిళలకు ప్రత్యేకంగా వైద్యుల నియామకానికి చర్యలు. జనాభా ప్రాతిపాదికన, అవసరానికి అనుగుణంగా ఇప్పటికే అందుబాటులో ఉన్న పి హెచ్ సి లను కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్లుగా అభివృద్ధి పరుచడం.

విద్యా వసతుల కల్పన

గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు మండల కేంద్రాలలో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు కృషి. ఎన్ డి ఏ సహకారంతో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కృషి. నియోజకవర్గంలో ఉన్న ప్రతి పాఠశాల భవనాన్ని తనిఖీ చేసి, అవసరం ఉన్న ప్రతీ చోట అదనపు గదులు, ప్రహరీ గోడలు, టాయిలెట్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు సత్వర చర్యలు. డి ఎస్ సి, ఎపిపిఎస్‌సి గ్రూపుల వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం ఇంటర్నెట్ సౌకర్యంతో కూడిన శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కృషి.

రైతు నేస్తం

ప్రతి రైతుకు టిడిపి ప్రభుత్వం అందించబోయే రూ.20వేల ఆర్థికసాయంతో పాటు బత్తాయి, నిమ్మ, మామిడి వంటి పంటలు ఎక్కువగా పండిస్తారు. కావున ఇక్కడ కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటుకు కృషి. రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి, మల్టీపర్పస్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందడానికి తోడ్పాటు. ప్రస్తుతం ఉన్న పశువైద్యశాలలు మెరుగుపరిచి వైద్యుల ద్వారా పాడి గేదెల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకంలో పాడి రైతులకులకు శిక్షణ ఇప్పించి, తద్వారా అధిక ఆదాయం పొందుటకు వీలు కల్పించడం. టిడిపి ప్రభుత్వంలో రైతులకు అందజేసిన సోలార్ పంప్‌సెట్ పంపిణీ పథకమును పునరుద్ధరణ.

పర్యటక కేంద్రంగా ఉదయగిరి

నియోజకవర్గానికి తలమానికంగా ఉదయగిరి కోటను తీర్చిదిద్ది, ఉదయగిరి ట్యాంక్‌బండ్ సుందరీకరణతో పర్యటక కేంద్రంగా అభివృద్ధికి సత్వర చర్యలు. నర్రవాడ వెంగమాంబ దేవస్థానం, రామలింగేశ్వర కొండపై శివాలయం, సిద్దేశ్వర పుణ్యక్షేత్రం, ఉదయగిరి పెద్ద మసీదు, ఉదయగిరి బర్డిట్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చిల అభివృద్ధికి చర్యలు.

క్రీడలకు పెద్దపీట

ఎంఎల్ఎ నిధులలో 10శాతం క్రీడలకు కేటాయింపు. నియోజకవర్గస్థాయిలో అన్ని సౌకర్యాలతో కూడిన ఇండోర్ అవుట్డోర్ స్టేడియాల నిర్మాణానికి కృషి. ప్రతి పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన క్రీడాసామగ్రితో కూడిన క్రీడా మైదానాలు ఏర్పాటు. ఏటా టోర్నమెంట్లు నిర్వహణ.

మహిళా సాధికారత

ఎన్నారై సమాజ సహకారంతో మహిళల కోసం ప్రత్యేకంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి. నైపుణ్యాభివృద్ధిలో భాగంగా మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్, కంప్యూటర్ కోర్సుల ఉచిత శిక్షణా కేంద్రాలు ఏర్పాటు.

రైల్వే లైను

ఉదయగిరి నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన, నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులను కేంద్ర ప్రభుత్వం సహకారంతో పూర్తి చేయడానికి కృషి.

సమగ్ర అభివృద్ధి

జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన చింతలదేవి కామధేను బ్రీడింగ్ సెంటర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి కృషి. నియోజకవర్గంలో బాగా వెనుకబడిన గ్రామాలను గుర్తించి, ప్రతియేటా మండలానికి ఒక గ్రామం చొప్పున దత్తత తీసుకుని, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కృషి. మండల కేంద్రాలలో బస్సు షెల్టర్లు నిర్మాణం మహిళల సౌకర్యం కోసం ప్రత్యేక వసతులు ఏర్పాటు.

ఒక్క అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా..

ప్రజాశక్తి-కలిగిరి

ఒక్క అవకాశమిస్తే ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని తూర్పు దూబగుంట, కృష్ణారెడ్డిపాలెం, చిన్న అన్నలూరు, తెల్లపాడు, బొట్టువారిపాలెం పంచాయతీలలో ఆయన తలపెట్టిన పల్లెపల్లెకు కాకర్ల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రచార రథంపై నుండి కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఓట్లు వేసి గెలిపించే బాధ్యత మీరు తీసుకోండి రోడ్డు వేసే బాధ్యత నేను తీసుకుంటాను అంటూ, గ్రామస్తులకు హామీనిచ్చారు. మీ గ్రామాల్లోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి టిడిపి హయాంలో మాత్రమే జరిగిందన్నారు. ఇళ్లు, రోడ్లు, కాలువలు, తదితర అన్ని అభివృద్ధి పనులు చేసింది టిడిపి ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. మోడీ సహకారంతో రాష్ట్ర ప్రజల తలరాతలను చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ మార్చనున్నారని, బంగారు భవిష్యత్‌ను ఇవ్వనున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం పైనే ఎంఎల్ఎకు శ్రద్ధ తప్ప, అభివృద్ధి చేయడంలో లేదన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించడం, గ్రావెల్ తరలించడం, దందాలు, కబ్జాలు తప్ప గత ఐదేళ్లలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. వైసిపి రాక్షస పాలనకు చరమగీతం ఉద్యమ గడ్డయిన కలిగిరి మండలం నుండి ప్రారంభం కావాలన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని తెలిపారు. 50 గడపలు ఉన్న ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపిస్తే ఉదయగిరి అంధకారం అవుతుందని, దోపిడీ, దౌర్జన్యాలు అధికమవుతాయని తెలిపారు. ఆయన దౌర్జన్యాలు, దోపిడీలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. గెలవకముందే ఓటర్లను బెదిరిస్తున్నారని గెలిచిన తర్వాత వారి రౌడీయిజం ఎలా ఉంటుందో ప్రజల గమనించాలన్నారు. పొదుపు గ్రూపులను ప్రవేశ పెట్టిన చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంభనకు కృషి చేశాడన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ అనే తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, భాషిం నరసింహ నాయుడు, చుండి కృష్ణారెడ్డి, కాకు మహేష్, మాదల శ్రీనివాసులు, పూసల ఎంగపనాయుడు, వరప్రసాద్, సిహెచ్ తాతయ్య, బుజ్జయ్య, చేరెడ్డి సుబ్బారెడ్డి, గ్రామ నాయకులు గంగవరపు మదన్, భక్తుల రాఘవులు, తోకల రాఘవులు, చెన్నుపల్లి మనోహర్, చంద్ర బలరాం, చిట్టిపోయిన గోవిందయ్య, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాకర్ల సురేష్

సప్లమెంటరీలో ఫలితాలకు కృషి చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

24వ తేదీ జరగనున్న పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల్లో విద్యార్థులను మంచి ఫలితాలు సాధించే విధంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని డిఇఒ పి వి జె రామారావు పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో డిఇఒ పివిజె రామారావు ఆత్మకూరు నియోజకవర్గస్థాయి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని వారు ఉత్తీర్ణులయ్యేలా చేయాలని తెలియజేశారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు

మాట్లాడుతున్న డిఇఒ రామారావు

ప్రత్యేక తరగతులు నిర్వహించి వారందరూ ఖచ్చితంగా ఉత్తీర్ణులయ్యేలా చూడాలని ఆదేశించారు. నాడు-నేడు ప్రధానోపాధ్యాయులు పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పనులు పూర్తి చేసుకుని ఉండేలా ప్రణాళిక చేసుకుని ఖచ్చితంగా అమలు చేయాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు ఆన్‌లైన్ తరగతులు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వారి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలను సందర్శించి నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ప్రతి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలల సమగ్ర సమాచారం తో ఉన్న డైరీని తయారు చేసుకోవాలని ఆదేశించారు. ఇకపై నేరుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతోనే నేరుగా సమావేశం నిర్వహిస్తానని తెలియజేశారు.జిల్లా సమగ్ర శిక్షా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుధీర్ బాబు, జిల్లా సమగ్ర శిక్షా ఎపిఒ ప్రసాద్, జిల్లా సమగ్ర శిక్షా జి.సి.డి.ఒ మమత, ఆత్మకూరు నియోజకవర్గ నోడల్ అధికారి చెంచయ్య పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో భోజనం వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి పట్టణంలో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న వేణు, శిరీష కుమార్తె సరస్వతి జన్మదినం సందర్భంగా గురువారం బోగోలు మండలం మంగమూరు రోడ్డు జాతీయ రహదారి ప్రక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని అనాథలకు, అనారోగ్యాలకు, అనాథ పిల్లలకు భోజనం, పండ్లు స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ పాప సరస్వతి జన్మదిన వేడుకలను ఆదరణ కేంద్రంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సొంత కడుపున పుట్టిన రక్తసంబంధీకులే చూడలేని ఈ రోజుల్లో డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి, భవానీలు అనాథలను, అభాగ్యులను ఆదరించి వారికి సేవ చేయడం అనేది ఎంతో అభినందనీయమని, భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి ఆదరణ కేంద్రాన్ని కావాల్సిన వసతులు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో బాల కృష్ణ, ఆదరణ కేంద్రం డాక్టర్ డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు : 13న జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మహేష్ ఆధ్వర్యంలో గురువారం కూటమి అభ్యర్థుల తరపున చుంచులూరు, పడమటినాయుడుపల్లి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న ఎస్‌సి వర్గీకరణ చేసేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, ప్రధాని మోడీ హామీనిచ్చి ఉన్నారన్నారు. అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు అంకయ్య, మహిళా ఉపాధ్యక్షురాలు వడ్లపల్లి రమణమ్మ, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు తిరుపతి, మందా నరేంద్ర, యువకులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సంగం

మండలంలోని మర్రిపాడు గ్రామంలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె ఆనం కైవల్యా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి విచ్చేసిన ఆనం కైవల్యా రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు, బిజెపి, జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో ఆనం కైవల్యారెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఎంఎల్ఎ నా తండ్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. సంగం బ్యారేజీ నిర్మాణ పనులు తన తండ్రి హయాంలోనే జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రమణమ్మ, మాజీ జెడ్‌పిటిసి గంగపట్నం చంద్రశేఖరయ్య, టిడిపి నాయకులు భీమేశ్వర్ రెడ్డి, హరిరెడ్డి, పార్థసారధి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, షాభాన్, జాజుల కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆనం రంగమయూర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆత్మకూరు పురపాలక పరిధిలోని ఒకటవ వార్డులో టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగమయూర్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి లగుతోటి ప్రసాద్, బిఎల్ఎ లింగంగుంట ప్రసాద్, టిడిపి యువ నాయకుడు చింతకుంట గోపాల్ రెడ్డి, ఓబుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలోకి చేరిక

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని ఎల్‌ఆర్ అగ్రహారం పంచాయతీలోని వైసిపి వీర అభిమానుడు గురువారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దాంతో ఆ గ్రామ వైసిపి కేడర్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఆ గ్రామ మాజీ సర్పంచ్ పోలకాటి సుధాకర్ 50మంది తనకు సంబంధించిన ముఖ్య అనుచరులతో మాజీ సొసైటీ చైర్మన్ కూరపాటి రామారావు స్థానిక సర్పంచ్ మంగళ తిరుమల, గుర్రం ప్రవీణ్, శ్రీధర్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ హఠాత్ పరిణామంతో ఆ గ్రామంలోని వైసిపి నాయకుల గుండెల్లో గుబులు రేగింది. నిన్న మొన్నటి వరకు ఈ పంచాయతీలో వైసిపికి తిరుగు లేదంటూ డాంబికలు పలికిన వైసిపి నాయకులు భయాందోళనకు లోనయ్యారు. ఈ పరిణామాలతో ఎల్‌ఆర్అగ్రహారం పంచాయతీలో పసుపు మయమైంది.

ప్రజాశక్తి-సీతారామపురం : సీతారామపురం పంచాయతీలోని హరిజనవాడకు చెందిన 20 టిడిపి కుటుంబాలు వైసిపి నాయకుడు డాక్టర్ ఆనంద్ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం సీతారామపురంలోని వైసిపి కార్యాలయంలో మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజు సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా వైసిపిలో చేరిన వారికి వైసిపి ఎల్లవేళలా అండగా ఉంటుందని దుగ్గిరెడ్డి గురువారెడ్డి, పి.సి.అల్లూరు రాజు భరోసా ఇచ్చారు. సీతారామపురం మండలం నుండి వైసిపికి అత్యధిక మెజారిటీ వచ్చేలా పని చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, వైసిపి నియోజకవర్గ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కల్లూరి రాజారెడ్డి, వైసిపి నాయకులు వంకేల సుధాకర్ రెడ్డి, పిడతల ప్రభాకర్, ఆదినారాయణరావు, మంకేన గిరి, మంకెన శ్రీను, కనుమల్లపూడి నాగార్జున, ఆదోని సుబ్బయ్య, పిడుగు నవీన్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకులతో సమావేశం

ప్రజాశక్తి- వరికుంటపాడు : వరికుంటపాడు వింజమూరు జనసేన నాయకులతో మాజీ జెడ్‌పి చైర్మన్ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.చెంచల బాబు యాదవ్ గురువారం సమావేశయ్యారు. ఈ సందర్భంగా స్థానిక చెంచురామయ్య నగర్‌లో చెంచలబాబు యాదవ్ అతిథి గృహంలో ఆయన మాట్లాడుతూ ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంఎల్ఎ అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను గెలిపించాలని ఇక మూడు రోజులు మాత్రమే ఉందన్నారు. ప్రతిష్టాత్మకంగా పనిచేసి టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పటాన్ రసూల్, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటకృష్ణకుమారి

బిఎల్‌ఒలతో ఎంపిడిఒ సమావేశం

ప్రజాశక్తి-వరికుంటపాడు

13 జరిగే సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా మండలంలోని బిఎల్‌ఒలతో ఎంపిడిఒ తోట వెంకట కృష్ణకుమారి గురువారం ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్‌ఒలు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు వచ్చే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఓటింగ్‌లో పాల్గొనే ఓటర్లకు సైతం తాగు నీటి వసతి, నీడ సౌకర్యం కల్పించాలన్నారు.

మద్యం అమ్మకాలతో లక్షలకోట్లు దోపిడీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టగానే మద్యం పాలసీని మార్చివేసి విషపూరితమైన మద్యాన్ని తయారుచేసి లక్షల కోట్ల రూపాయల దోచుకున్నారని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గురువారం ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కరటంపాడు, బోయిల చిరివెళ్ల మహిమలూరు, మహిమలూరు, రామస్వామి పల్లి, బండ్లపల్లి, బసవరాజుపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఒక్క అవకాశం ఇవ్వమని అడిగితే ఆ ఒక్క అవకాశంలో ఐదు సంవత్సరాలలో ఈ రాష్ట్రాన్ని దోపిడీకి గురి చేశారన్నారు. రాష్ట్రంలో విషపూరితమైన మద్యాన్ని తయారుచేసి రాష్ట్రంలో లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. వైసిపి నుండి పార్లమెంటుకు పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి ఇవాళ మనకు సేవ చేస్తానని వస్తున్నాడని, దాదాపు 50 సంవత్సరాల క్రితం జిల్లా వదిలి పారిపోయాడన్నారు. ఆయన ఎక్కడ ఏం చేశాడో కూడా తెలియదని ఆనం విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో కలిసి జైలుకు పోయి వచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి, విజయసాయిరెడ్డిలు చెంచలగూడ జైల్లో ఉండొచ్చారని, బెయిల్‌పై వచ్చారని వాయిదాలు తిరుగుతూ ఉన్నారని వాయిదాల పెద్దమనిషి అన్నారు. రెండవ సంవత్సరం మీరిచ్చిన ఒక్క అవకాశాన్ని రాష్ట్రంలో ఇసుక, తెల్లరాయి, ఎర్రమట్టి లాంటివి దోపిడీకి గురి చేసిందన్నారు. 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, బిజెపి నేత కర్నాటి ఆంజనేయులు రెడ్డి, మాజీ ఎంపిటిసి గార్లపట్టి వేణుగోపాల్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, సర్పంచ్ పూనుగుంట రేవతి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా మేకపాటి విక్రమ్ రెడ్డిని, పార్లమెంటు అభ్యర్థిగా వేణుంబాక విజయసాయి రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని బట్టేపాడు గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. మాజీ జెడ్‌పిటిసి జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, వైసిపి యువ నాయకుడు బొమ్మిరెడ్డి తారక్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. కార్యక్రమంలో వాసిపల్లి లక్ష్మీరెడ్డి, వాసిపల్లి దయాకర్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవి, చిల్లూరు వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు తెలిపారు. గురువారం సీతారామపురం పంచాయతీలోని పంద్రంగి గ్రామంలో వైసిపి అభ్యర్థుల విజయం కోసం పర్యటించి, ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. డమ్మీ ఈవిఎం ప్యాడ్ ద్వారా వైసిపి గుర్తులను చూపిస్తూ ఓటు వేయాలని కోరారు. వార్డ్ మెంబర్లు కటారి శ్రీనివాసులు, కొండమురి రవీంద్ర, నాయకులు ఆదినారాయణరావు, ఏనుగుల రూపేష్, వెంకట సుబ్బయ్య, గుండుపల్లి శ్రీను, పిడతల ప్రభాకర్, వాడకొప్పు వెంకటయ్య, పశుపుల తిరుపతయ్య, గోగుల నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెంలో గురువారం వార్డ్ సభ్యులు నిర్మల్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం 99శాతం పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పేద ,బడుగు, బలహీన వర్గాలకు వారిని ఆర్థిక అభివృద్ధికి చేశారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధా, అరుణ్, చంటి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఏ గడపకు వెళ్లినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి సతీమణి సునంద రెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలంలోని లేబూరు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో విజయసాయి రెడ్డి సతీమణి సునంద రెడ్డి, కుమార్తె నేహారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరిగి వైసిపి ప్రభుత్వం అందించే పథకాలు గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రసన్నకుమార్ రెడ్డి కోవూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు గౌరీ, బాబయ్య, శ్రావణ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతిచెందిన జింకలను పరిశీలిస్తున్న అధికారులు

రైలు ఢీకొని జింకలు మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కొండ బిట్రగుంట రైల్వేట్రాక్ సమీపంలో గురువారం రైల్వేట్రాక్ దాటుతున్న జింకలను రైలు ఢీకొనడంతో మృతి చెందాయని కావలి అటవీ రేంజ్ అధికారి ఆర్.సుమన్ తెలిపారు. అనంతరం అటవీ శాఖ అధికారి సుమన్ మాట్లాడుతూ ఎండాకాలం కారణంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తాగునీటి కోసం జింకలు అడవి నుండి జనావాసాల్లోకి సంచరిస్తున్నాయని, వాటి దాహార్తిని తీర్చేందుకు అడవిలో అక్కడక్కడ నీటి గుంతలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిట్రగుంట హెడ్ కానిస్టేబుల్ ఎస్‌కె.బాషా, కానిస్టేబుల్ కె.నాగమల్లేష్, ముంగుమూరు వెటర్నరీ అసిస్టెంట్ సి.రాజు, సిబ్బంది ఉన్నారు.

దోపిడీ దొంగలను తరిమి కొట్టండి

ప్రజాశక్తి-విడవలూరు

నియోజకవర్గంలో గ్రావెల్, మట్టి, ఇసుక దోపిడీ చేసిన ఎంఎల్ఎ ప్రసన్నకు ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని కోవూరు ఎన్‌డిఎ కూటమి కోవూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముదివర్తి, అన్నారెడ్డి పాలెం, భద్రాచలం, విడవలూరు ప్రాంతాలలో గురువారం ఆమె రోడ్ షో నిర్వహించారు. భారీ సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అడుగడుగున మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు. టీడీపీ గెలుపు ఖాయమని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఎన్డిఏ కూటమి కోవూరు అసెంబ్లీ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి గజమాలతో మంగళ హారతులతో ప్రజలు నాయకులు మద్దతుగా మండలంలోని నాయకులు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి లేదని మండిపడ్డారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ఉండాలని, అది ఒక్క చంద్రబాబు తోనే సాధ్యమని తెలిపారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు కోవూరు నియోజకవర్గాన్ని సమస్యలు లేని విధంగా అందరికీ అందుబాటులో ఉంటానని ప్రతి ఒక్కరికీ రెండు ఓట్లు ఇస్తారని ఒకటి ప్రశాంతి రెడ్డికి, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు.

మాట్లాడుతున్న కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ఇల్లు, స్థలాలు కోల్పోయే వారికి నష్టం జరగకుండా చూస్తానని, మీకు అండగా ఉండి, మీ స్థలాలు, పొలాల ఇబ్బందులను తొలగించే ప్రయత్నం తప్పక చేస్తానని హామీ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, అరాచక పాలన అంతమొందించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజల ఆస్తులను దోచుకోవడమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొని వచ్చారన్నారు. జగన్ రెడ్డి కి దోచుకున్నది సరిపోక ప్రజల ఆస్తులను కూడా దోచుకోవడానికి సిద్ధమై పోయా రన్నారు. మనకిచ్చే పాస్ పుస్తకాలపై, హద్దు రాళ్లపై కూడా జగన్ ఫొటో ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. మనం కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు కోల్పోయే ప్రమాదం ఉందన్న విషయం గుర్తించాలన్నారు. నాసిరకం మద్యం తీసుకొని వచ్చి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రోడ్డుకు మోక్షం కల్పించలేదన్నారు. ప్రతి నిత్యం వేలది మంది రాకపోకలు సాగిస్తున్నారని, రోడ్డు దుస్థితి కారణంగా ప్రాణాలను కోల్పో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రావెల్, మట్టి, ఇసుక ఎమ్మెల్యే దోపిడీ చేశారన్నారు. రోడ్లు, కరెంట్ లేవన్నారు. ఏ ఊరు ఎక్కడ ఉందో ఎమ్మెల్యే కు తెలియదు కానీ మంచి మట్టి ఎక్కడ దొరుకుతుందో మాత్రం చెప్పగలడని విమర్శించారు. కేవలం మరో ఐదు రోజులు కష్ట పడితే ఐదేళ్ల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు నాంది పలుకుదా మన్నారు. మే 13న జరిగే పోలింగ్, జూన్ 4న వచ్చే మెజారిటీని మాత్రమే చూస్తున్నాని, కష్ట పడి పనిచేయండన్నారు. తనను ఎమ్మెల్యే గా, వేమిరెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించండి అంటూ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగొద్దు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రత్యర్థి పార్టీలు ప్రజలకు ఎన్ని విధాలుగా ప్రలోభ పెట్టాలని చూసినా, ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరని, ఐదేళ్ల సంక్షేమ పాలనతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలందరి గుండెల్లో నిలిచిపోయారని నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి సతీమణి సునంద విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం నగరంలోని 49వ

కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానిస్తున్న దృశ్యం

డివిజన్లో స్థానిక కార్పొరేటర్ వందవాసి రాజేశ్వరి, డివిజన్ పార్టీ ఇన్చార్జ్ వందవాసి రంగ, బొందిలీ కార్పొరేషన్ డైరెక్టర్ జేపీ కస్తూరితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రచారంలో వారి సంతోషం మాతో పంచుకుంటున్నారని తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తన భర్త విజయసాయి రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ స్థానిక నేతలు షబ్బీర్, బొమ్మిడి శ్రీనివాస్,సీహెచ్ వెంకటేష్, పిల్లా సుజాత పాల్గొన్నారు.

ఓట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి!

ప్రజాశక్తి-కావలి

బుడంగుంట గిరిజన కాలనీలో ఓట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. గురువారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. కావలి సిసిఐ పోలీసుల ద్వారా వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ బుడంగుంట గిరిజన కాలనీలో దాదాపు 35మంది గిరిజనులకు సంబంధించి 17వ వార్డులో 93వ బూత్‌కు సంబంధించి నిర్లక్ష్యంగా ఓట్లు తొలగించారని తెలిపారు. అధికా రులు పర్యవేక్షించకుండా బాలకృష్ణారెడ్డి నగర్లో 70 ఓట్లు తొలగించారు. చౌటూరి వెంకట రత్నం వద్ద నుండి దాదాపు 70ఓట్లు

నినాదాలు చేస్తున్న దృశ్యం

తొలగిం చారని తెలిపారు. కేవలం గిరిజనుల ఓట్లు మాత్రమే తొలగించారని, బాలకృష్ణారెడ్డినగర్, బుడంగుంట గిరిజన కాలనీలో ఇంత మంది ఓటర్లను తొలగించడం అన్యాయ మన్నారు. ప్రజాస్వామ్య దేశంలోఅట్టడుగువర్గాలకు సంబంధించిన ఓటర్లను బిఎల్ఓ వారుపర్యవేక్షణ అధి కారులు, విఆర్ఒలు, సచివాలయ ఉద్యోగస్తుల ఎవరు కలిసి బడుగు వర్గాల ఓటర్లను తొలగించడం అన్యాయమన్నారు. రెండువార్డుల్లో ఉన్నటువంటి ఓట్లను వెంటనే పునరుద్ధరించి వారికి ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో చౌటూరి వెంకట రత్నం, లక్ష్మయ్య, జెడ్డా వాసు, మహిళలు పాల్గొన్నారు.

'కోసూరు' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సర్వేపల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి కోసూరు నారాయణ గౌడ్ తనదైన శైలిలో దూసుకుపోతున్నా రు. నారాయణ గౌడ్ ఇప్పటికే తోటపల్లిగూడూరు, ముత్తుకూరు మండలాలను చుట్టేశారు. గురువారం మనుబోలు మండలంలో నారాయణ గౌడ్ ఎన్నికల ప్రచారం ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజ కవర్గ ప్రజలు తనను ఎంతగానో ఆదరిస్తున్నారు. తనను గెలిపిస్తే సర్వే పల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగా ల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నాయి. గురువారం 44వ డివిజన్ ప్రాంతంలో నగర అసెంబ్లీ స్థానానికి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఖలీల్ అహ్మద్ గెలుపును ఆకాంక్షిస్తూ ఆ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారం చాకలి వీధి, తిప్పరాజువారి వీధి, ఆచారి వీధి, శిఖరంవారీ వీధి,కుంజేటి వారి వీధి, పెద్దబజారు, దీరాగ్ వీధి, యాసిన్ వీధి,తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. పార్లమెంట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంబాకం విజయసాయిరెడ్డి ఎన్నికల గుర్తు ఫ్యాన్‌పై వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి.

కావలి మున్సిపల్ పరిధిలోని బాపూజీ నగర్ ఎదురుగా ఉదయగిరి రోడ్డులో రహీం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, ప్రపంచ మానవ హక్కుల అవగాహనా సంఘం (ప్రా) దక్షిణాంధ్ర రీజనల్ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ అలీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను గురువారం కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ప్రారంభించా రు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈరోజు రహీం చారిటబుల్ ట్రస్ట్ ప్రపంచ మానవ హక్కుల అవగాహనా సంఘం ఆధ్వర్యం లో చలివేంద్రం ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంచ దగ్గ విషయం అన్నారు.

పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఇండియా బ్లాక్ అభ్యర్థి సిపిఎం నగర అభ్యర్థి మూలం రమేష్, కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి కొప్పుల రాజు, నెల్లూరు రూరల్ నియోజ కవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి షేక్ ఫయాజ్‌ను గెలిపించాలని కొప్పుల రాజు సతీమణి దమయంతి ప్రజలను కోరారు. నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, టి రమణయ్య, జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, సిపిఎం పూడిపర్తి జనార్దన్, పల్లవరపు చెంచయ్య, పల్లవరపు సుబ్రహ్మణ్యం, జానా లక్ష్మీ ప్రసాద్, బాలు ఆదిశేషయ్య, అచ్చి అనంతయ్య, ఒలిపి కృష్ణమ్మ, మల్లె సింహగిరి, ఏగ్గోలు భాస్కర్, శేషం సుదర్శన్, నరేష్, దారా శివయ్య పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

వైసిపికి పలువురు మద్దతు

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సమయంలో అన్ని వర్గాల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది... వైఎస్ఆర్ సిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి,ఆ పార్టీ నాయకుడు మేఘనాథ్ సింగ్ ఆధ్వర్యంలో గురువారం రామమూర్తి నగర్ విజయసాయిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బొందిలీ సామాజికవర్గ నాయకులు పార్టీలో చేరారు.ఆ సమాజిక వర్గ నాయకుడు శ్రీ కోటి సింగ్ తదితరులు పార్టీలో చేరేందుకు రాగా వారికి విజయసాయిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ మాజీ సిఎం.వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన హయంలో బొందిలీ సామాజిక వర్గానికి బీసీ(బీ) గ్రూపులో చేర్చి రిజర్వేషన్ కల్పించి ఎంతో సహాయం చేశారన్నారు. .సిఎం జగన్ బొందిలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి గౌరవం కల్పించారని తెలిపారు.ఈ సమాజిక వర్గాన్ని కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని వారికి హామీ ఇచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బొందిలీ సామాజిక వర్గం మా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

ప్రచారం చేస్తున్న దృశ్యం

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

నిత్యం అందుబాటులో ఉండే దగు మాటి వెంకట కృష్ణారెడ్డిని కావలి అసెంబ్లీకి , వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిను నెల్లూరు పార్లమెంట్ కు అత్యధిక ఓట్లు వేసి,గెలిపించుకుందామని టీడీపీ జిల్లా మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మావతిశ్రీదేవి పిలుపునిచ్చారు. గురువారం 33 వార్డు ఇన్‌ఛార్జి జ్వాల సుబ్రహ్మణ్యం, చంద్ర, సాదు శ్రీధర్ ఆధ్వర్యంలో తెదేపా జిల్లా మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మావతిశ్రీదేవి ముమ్మర ప్రచారం గావించారు ఇంటింటికి వెళ్లి తెదేపా-జనసేన-భాజపా కావలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కావ్యా కృష్ణరెడ్డి రూపొందించిన లోకల్ మేనిఫెస్టో, చంద్రబాబు అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల పోస్టర్లను అంద జేశారు.కార్యక్రమంలో నాగరాజు, చెంచులక్ష్మి, మహేంద్ర, శివ మణి, వినయ్ పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలోని కాలేరుగుంట సమీపంలో రోడ్డు పక్కన పట్టలతో ఇల్లు నిర్మించుకొని యాచించుకుంటూ జీవనం సాగిస్తున్న అనాథ అంధ వృద్ధుడు కన్నయ్య(70) గురువారం మతి చెందాడు. సంయుక్త సేవా సంస్థ ద్వారా ఆ సంస్థ సభ్యులైన డాక్టర్ నళిని పద్మ, డాక్టర్.రవికాంత్, ఒట్టూరు శ్రీనివాసులు, అలహరి రామకృష్ణ, శాంతి వర్ధన్ ల సహాయంతో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా అంత్యక్రియలు నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థవ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ కన్నయ్య గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు పక్కన యాచించుకుంటూ జీవించేవారని తెలిపారు. గతంలో కన్నయ్య భార్య చనిపోతే ఆమె అంత్యక్రియలు సంయుక్త సేవాసంస్థ ద్వారా నిర్వహించామన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆశా వర్కర్లకు అలవెన్స్ అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం అలవెన్స్‌లు అందజేయాలని కోరుతూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం. పెంచలయ్యకు, జిల్లా ఉన్నతాధికారులను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా ప్రదాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల వద్ద ఆశాలు హాజరుకావాలని ఉత్తర్వులు జారీ చేశార న్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల విధులకు హాజరైయ్యే సిబ్బందికి ప్రభుత్వం అలవెన్సులు చెల్లించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఆలోచన చేసి ఆశాలకు సైతం అలవెన్సు అందజేయాలని కోరారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు రమాదేవి, ఎం.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

'నేదురుమల్లి'కి నివాళి

ప్రజాశక్తి -నెల్లూరు : స్థానిక ఇందిరా భవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తలారి బాల సుధాకర్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి పదో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, వివిధ నియోజ కవర్గాల అభ్యర్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి

ప్రజాశక్తి -నెల్లూరు : ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా జనసేన పార్టీ అహర్నిశలు కష్టపడుతుందని నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన టి డి పి మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు సర్వేపల్లి ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అధ్య క్షుడు అబ్దుల్ అజీజ్ ని బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూనె మల్లికార్జున్ యాదవ్ మాట్లా డుతూ జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ ఆదేశాల మేరకు ఈ రోజున తెలుగుదేశం, బిజెపి, నాయ కులను మర్యా దపూ ర్వకంగా కలిసినట్లు తెలిపారు. నాయకు లతో కలిసి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తా మన్నారు. జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి , జనసేన నేతలు వేటూరి రవికుమార్ , కారంపొడి కష్ణారెడ్డి, గునుకుల కిషోర్, బి సురేష్ నాయుడు, పవన్ యాదవ్, గుర్రం కిషోర్, భవాని ఉన్నారు.

ముస్లిం రిజర్వేషన్లకు ఇబ్బంది లేదు..

ప్రజాశక్తి-ఉదయగిరి

భారతదేశంలో ముస్లిం రిజర్వేషన్లకు ఎలాంటి ఢోకా లేదని చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ తమ ప్రాణాలైనా అడ్డుపెట్టి రిజర్వేషన్లు కాపాడుతారని పాన్‌ఇండియా సెలబ్రిటీ, జనసేన రాష్ట్ర కార్యదర్శి జానీ మాస్టర్ హామీనిచ్చారు. గురువారం ఉదయగిరిలోని పంచాయతీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడచిన ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ 25 సంవత్సరాల వెనక్కి వెళ్లిందని, సంక్షేమం పేరుతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టిస్తూ అభివృద్ధిని మర్చిపోయారన్నారు. సంక్షేమం అంటే ఇప్పుడు ఇచ్చే సంక్షేమం కాదని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదవాడికి సగటున కూడు, గూడు, దుస్తులు అనే నినాదంతో కిలో బియ్యం రెండు రూపాయలకు అందించి పేదవాళ్ల ఆకలి తీర్చారని దాన్ని సంక్షేమం అంటారన్నారు. 200 ఉన్న సామాజిక పింఛన్ రూ.2వేలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుది కాదా అని ప్రశ్నించారు. బిజెపితో పొత్తు పెట్టుకోవడానికి ప్రధాన కారణం ఎన్నికలు సజావుగా జరగాలనే ఉద్దేశంతోనని కేంద్రంలో అధికారంలోకి రాబోయేది బిజెపి కాబట్టి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిధులు రాబట్టాలంటే బిజెపితో పొత్తు తప్పదని ఈ విషయం ఓటర్లు గుర్తించాలని నిసూచించారు. ఇప్పటివరకు గడచిన ఎన్నికలలో ఓటు మనకోసం వేసుకున్నామని ఇప్పుడు 25 సంవత్సరాల యువత భవిష్యత్తు గురించి ఓటు వేయాల్సిన అవసరం వచ్చిందని ఈ రాష్ట్రంలో ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను 13వ తేదీన ఈవిఎం మిషన్లో ఉన్న రెండవ నెంబర్‌పై సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విన్నవించుకున్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను ఓడించడానికి శతవిధాల ప్రయత్నం చేస్తున్నారని పవన్ కళ్యాణ్ గెలవబోతున్నారని గెలిచి తీరతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యమని ముస్లిం రిజర్వేషన్లపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని మరోసారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మాజీ జెడ్‌పి చెంచల బాబు యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రియాజ్, జనసేన నాయకులు కాశీరావు, సయ్యద్ సజీల్, సంధాని పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొరియోగ్రాఫర్ జానీమాస్టర్

అసత్య అరోపణలు సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు

వాస్తవాలు తెలుసు కోకుండా వైసిపి ఎంపి అభ్యర్థి వేణుం బాక విజయసాయిరెడ్డి అర్ధరహిత అరోపణలు చేయడం సిగ్గుచేటని టిడిపి నేత, మాజీ డిప్యూటి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13వ తేదిన జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసే ముందు ఒక్క సారి ఆలోచన చేసి అనంతరం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలన్నారు. నిద్ర లేచినప్పటి నుంచి నుంచి నిద్రపోయే వరకు పది మందికి సహాయం చేసే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఓట్లు వేయాలో.. ఖాళీ స్థలాలును ఆక్రమించి భూకబ్జాలు చేసే వేణుం బాక విజయసాయిరెడ్డికి ఓట్లు వేయాల్లో ఒక్కసారి ఆలోచన చేసుకోవాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎంపిగా ఒక బాధ్యత కలిగిన పదవిలో కొనసాగుతూ తన సొంత గ్రామానికి ఏమీ చేయలేని వ్యక్తి తనకు ఓట్లు వేసి గెలిపిస్తే జిల్లాను అభివృద్ధి చేస్తానంటూ ప్రత్యేక మ్యానిఫెస్టోను ప్రకటించడం నవ్వుపుట్టిస్తుందన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థికి చీఫ్ ఏజెంట్ అయిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి అన్న విషయం కూడా తెలియకుండా అర్ధరహితంగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తనను రౌడీ షీటర్ అని ఆరోపణలు చేశారని, నిజానికి తనపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. కడప లోక్‌సభ ఉప ఎన్నికలు జరుగుతున్న సమ యంలో కమలాపురం నియోజ కవర్గానికి వైసిపి ఇన్‌చార్జీగా వ్యవహరించానని, ఎర్రగొండపాలెం, కొండెపి నియోజకవర్గానికి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించామని ఆ సమయంలో తాను రౌడీ షిటర్ అన్న విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే నెంబరు 2గా చెప్పుకుంటున్న సాయిరెడ్డి తన సొంత గ్రామానికి తాగునీటి వసతి సైతం కల్పించలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి నూతనంగా వచ్చిన సాయిరెడ్డి అన్ని తెలుసుకోని ఆరోపణలు చేయాలని హితవు పలికారు

మాట్లాడుతున్న టిడిపి నేత రూప్‌కుమార్ యాదవ్

ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండి..!

ప్రజాశక్తి-గుడ్లూరు : కేంద్ర, రాష్ట్ర ప్రయోజనాల కోసం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు గెలిపించాలని కందుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గౌస్ మోహిత్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసరాజు సిపిఎం నాయకులు జి వెంకటేశ్వర్లు ఓటర్లకి విజ్ఞప్తి చేశారు. మండలంలోని చెట్టు మోచర్ల పొట్లూరు పాచెర్ల చెమిడిదిపాడు గుడ్లూరు గ్రామాల్లో గురువారం విస్తృత ప్రచారం చేశారు. టిడిపి కూటమిని, వైసిపిని ఓడించాలన్నారు. ఇండియా బ్లాక్ అభ్యర్థుల్ని గెలిపిం చాలన్నారు నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన కొప్పుల రాజుకి కందుకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గౌస్ మోహిద్దీనికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం జాతీయ దళిత విభాగం చైర్మన్ రాజేష్ ఉన్నారు.

ఓటర్లను అభ్యర్థిస్తున్న ఇండియా బ్లాక్ అభ్యర్థులు